# తెలుగు వారి ఆత్మగౌరం కోసం పుట్టిన పార్టీ టిడిపి - టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, మార్చి 29, ప్రభాతవార్త :
ప్రజలే దేవుళ్లు-సమాజమే దేవాళయం అనే నినాదంతో తెలుగు వారి ఆత్మగౌరం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వెటర్నరీ ఆసుపత్రి వద్ద జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధాకర్, బీసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, ఎంపీటిసి శ్రీనివాసులు, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, తెలుగుయువత అధ్యక్షుడు బూదిలి ఓబుళరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, మాజీ కో అప్షన్ నిజాం, నాయకులు తుమ్మల మహబూబ్‌బాషలు పాల్గొని మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చారన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలలకే అధికారంలోకి వచ్చిన ఎకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. టిడిపిలోనే సామాజిక న్యాయం జరుగోతోందన్నారు. బడుగులు రాజ్యాధికారం పొందుతున్నారంటే అది టిడిపి వల్లే అన్నారు. అన్ని వర్గాలకు టిడిపి న్యాయం చేస్తోందని, బీసిలు అంటే బ్యాక్‌బోన్ అని గుర్తించి వారికి రాజకీయ గుర్తింపు ఇచ్చిందన్నారు. కనుక ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి రాజారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాను, నాయకులు చౌట కిష్టప్ప, శివారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అంజినరెడ్డి, రంగారెడ్డి, సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, షబ్బీర్, రమణారెడ్డి, మీ సేవ సుధాకర్, సాదీ నాగరాజు, మస్తానమ్మ, అంజినప్ప, సోము, మనోహర్, గంగాద్రితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొండకమర్లలో .....** మండల పరిధిలోని కొండకమర్లలో పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, పార్లమెంట్ ఎస్సీ సెల్ రామాంజినేయులు, నియోజకవర్గ బీసీ సెల్ నాయకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి కోక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలక్రిష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, డీలర్ గంగాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, ఇర్షాద్, షమూన్, గంగులప్ప, గండికోట భాస్కర్, బడిశం సురేష్, సాదిక్‌వలి, పందిబోటు శంకర, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురువేస్తున్న టిడిపి నాయకులు





ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

**సంత వేలం వాయిదా :** ఓబుళదేవరచెరువు, మార్చి 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండకమర్ల వారపు సంతగేటు వేలం బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపిడీఓ రాబర్ట్ విల్సన్ తెలిపారు. శనివారం కొండకమర్ల సచివాలయంలో సర్పంచ్ శ్రావణి, ఎంపీడిఓ, ఈఓఆర్‌డీ కేశవరెడ్డిల పర్యవేక్షణలో బహిరంగా వేలం పాటు నిర్వహించారు. కాగా రూ 3.60 లక్షలకు ప్రభుత్వం నగ్నాయింపు ధర నిర్ణయించడంతో వేలం పాటు పాడేందుకు ధరావత్తు రుసుం చెల్లించిన ఔత్సాహికులు ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దేశ రాజధానిలో తాడిపత్రి మున్సిపాలిటీ పేరు

## - దేశంలోని అగ్రగామి మున్సిపాలిటీల్లో తాడిపత్రి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు - స్కోచ్ అవార్డు దక్కించుకున్న తాడిపత్రి మున్సిపాలిటీ - సాలిడ్ వ్యర్థ సేకరణ, నాశన పద్ధతులు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన తాడిపత్రి మున్సిపాలిటీ - పట్టణ అభివృద్ధి వైపు మా ప్రయత్నాలు కొనసాగుతూనే వుంటాయి - కమీషనర్ శివరామకృష్ణ

తాడిపత్రిటౌన్, మార్చి 29 ప్రభాతవార్త
దేశ రాజధాని న్యూఢిల్లీలో తాడిపత్రి మున్సిపాలిటీ పేరు మార్మోగింది. 100వ జాతీయ స్కోచ్ అవార్డుల్లో తాడిపత్రి మున్సిపాలిటీ సిల్వర్ మెడల్ సాధించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా తాడిపత్రి మున్సిపాలిటీ నిలిచింది. తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ ప్రఖ్యాత 100వ స్కోచ్ అవార్డుల వేడుకలో వెండి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును శనివారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపాలిటీలో ప్రభుత్వ వ్యవస్థ, ప్రజాసేవలో చేసిన అసాధారణ కృషిని గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారు. సాలిడ్ వ్యర్థ సేకరణ, నాశన పద్ధతులు విభాగంలో ఈ అవార్డును పొందారు. తాడిపత్రి మున్సిపాలిటీ స్థిరమైన వ్యర్థ నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ రంగంలో చేసిన సేవలకు ఈ అవార్డు అందుకొని, ఇతర మున్సిపాలిటీలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. స్కోచ్ అవార్డులు అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియతో ప్రసిద్ధి చెందిన అవార్డులు. ఈ అవార్డుల ద్వారా గవర్నెన్స్, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత వంటి రంగాల్లో ప్రతిభను గుర్తించడం జరుగుతుంది. ఈ అవార్డు సాధించడం శివరామకృష్ణ ఆయన బృందం యొక్క అంకితభావం, సమర్థత, వ్యూహాత్మక దృష్టిని తెలియచేస్తోంది. అవార్డు అందుకున్న సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ అవార్డు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్. జె.సి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పారిశుద్ధ్య కార్మికుల కృషి, ప్రజల సహకారానికి గుర్తింపు అన్నారు. వారు తాడిపత్రిని మరింత శుభ్రంగా మరియు ఆకర్షణీయంగా మార్చడంలో కృషి చేస్తున్నాం



స్కోచ్ అవార్డు అందుకుంటున్న కమీషనర్ శివరామకృష్ణ



స్కోచ్ అవార్డు

న్నారు. మేము పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ అభివృద్ధి వైపు మా ప్రయత్నాలను కొనసాగించేందుకు ఎప్పుడూ సిద్ధంగా వుంటామన్నారు. అలాగే, 2024 డిసెంబర్ 20న తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ రాష్ట్ర స్థాయి ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డుల్లో స్వర్ణ పురస్కారం గెలుచుకున్నారు. ఈ పురస్కారం తాడిపత్రి మున్సిపాలిటీ చేసిన విద్యుత్ సంరక్షణ ప్రక్రియ, విద్యుత్ సద్వినియోగంకు గాను ప్రదానం చేశారు. ఈ అవార్డులు తాడిపత్రి మున్సిపాలిటికి ఒక గొప్ప గౌరవాన్ని తెచ్చాయి. దేశంలోని అగ్రగామి మున్సిపాలిటీల్లో తాడిపత్రి కూడా పతాక స్థాయికి చేరుకుంది. ఇది ప్రభుత్వ వ్యవస్థ, పౌర పరిపాలన, విద్యుత్ సద్వినియోగంలో తనదైన నాయకత్వాన్ని చాటుతుంది.

# ఉగాది ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

## - వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త
ఉగాది ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, విజయవంతంగా నిర్వహించాలని ఇందుకోసం అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఉగాది ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ కార్యక్రమం కోసం జాయింట్ కలెక్టర్ ఇన్‌చార్జ్‌గా వుంటారన్నారు. ఉగాది ఉత్సవాల్లో వేద పండితుల ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, ఉగాది పచ్చడి పంపిణీ, ఎద్దులబండి ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులు వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేసవి సందర్భంగా మెడికల్ సిబ్బందిని అందుబాటులో వుంచాలని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. రెవెన్యూ భవనం డెకరేషన్ బాగా ఉండాలని, ఎంట్రెన్స్ గేట్ కూడా అలంకరించాలని, రంగోలి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొనాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక సంస్థ కమీషనర్ బాలరాజు, డిఇఒ ప్రసాద్ బాబు, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమా మహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమీషనర్ ఆదిశేషనాయుడు, జిల్లా పర్యాటకశాఖ అధికారి జయకుమార్‌బాబు, తహశీల్దార్ హరికుమార్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తెదేపా కుటుంబ సభ్యులుకు పిలుపునిచ్చిన మండల కన్వీనర్ రాజశేఖర్

నల్లచెరువు మార్చి 28, ప్రభాతవార్త మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్ పత్రిక ప్రకటన తెలిపారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నల్లచెరువు బస్టాండ్ కూడలి నందు ఉదయం 8. గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని తెదేపా మండల కన్వీనర్ తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు



తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్

# ఘనంగా శ్రీకోదండరామస్వామి ఆలయంలో పూజలు

అమడగూరు, మార్చి 29 ప్రభాతవార్త
అమడగూరు మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామసీత లక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు దత్తుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు పంచామృతంతో పాటు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏ.కొత్తపల్లి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీకోదండరామస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

# భోగతి వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

యల్లనూరు, మార్చి 29 ప్రభాతవార్త
యల్లనూరు మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు శనివారం భోగతి వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఉపవాసదీక్ష అనంతరం వారికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో ముస్లింసోదరులు ఈ విందులో పాల్గొన్నారు.



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ముస్లింలు

# హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మార్చి 29 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న నిర్వహించనున్న శ్రీవీరహనుమాన్ విజయయాత్ర, హనుమాన్ జయంతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేర్కొన్నారు. హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను తాడిపత్రి పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనంతపూర్ విభాగ్ సంఘచాలక్ ఆర్.హిమకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. జైశ్రీరామ్ భక్త మండలి నిర్వాహకులు మాట్లాడుతూ ఏప్రిల్ 12న ప్రతి ఇంటి నుండి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చెయాలని కోరారు. హనుమంతుని శోభాయాత్రలో పాల్గొనాలని హనుమంతుని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్త మండలి నిర్వాహకులు రాధాకృష్ణ,, పివి ప్రతాపరెడ్డి, చిరంజీవులు, సింగరి లక్ష్మినారాయణ, రామాంజనేయులు, పోతుల గంగాధర్‌యాదవ్, రంగనాథరెడ్డి, నారాయణస్వామి, వేణుగోపాల్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్

కూడేరు, మార్చి 29 ప్రభాతవార్త
వైకల్యాన్ని జయించి వికలాంగులు, సకలాంగుల సమస్యలపై నిరంతర పోరాటం చేసి సంకల్పం ఉంటే సాధించలేనిది ఏది ఉండదని విజయానికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డు కాదని, మనసుంటే మార్గముంటదని నిరూపించిన కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన వికలాంగుడు ఓ.పెద్దన్న వికలాంగుల సంఘం ఏర్పాటు అయినప్పటినుండి వారి సమస్యలపై మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోరాటాలు అనేకం చేశాడు. ఆ సేవలో భాగంగానే జిల్లా రాష్ట్ర అవార్డులను దక్కించుకున్నాడు. ఎన్నో రకాలుగా ప్రజల పక్షాన ఉండి పోరాటాలు చేసిన సేవలను గుర్తించిన తమిళనాడు, ఆసియా దేశాల ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఓ.పెద్దన్నకు డాక్టరేట్ ప్రధానం చేశారు. పెద్దన్నకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తూ ఆయనను అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



డాక్టరేట్ అందుకుంటున్న పెద్దన్న

# యల్లనూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

యల్లనూరు, మార్చి 29 ప్రభాతవార్త
యల్లనూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు కుచువారిపల్లి ప్రసాద్ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎన్‌టిఆర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత కిలో 2 రూపాయల బియ్యం, ఇళ్లు లేని నీరు పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్లో హనుమంతు, దొడ్లో రమేష్, ఆదినారాయణ, దాదు. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పుట్లూరు, మార్చి 29 ప్రభాతవార్త
పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల టిడిపి నాయకుడు గోవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో బడుగు, బలహీనవర్గాల పార్టీగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా రూపుదిద్దుకుని తెలుగు జాతి కీర్తిని దశదిశలా చాటుకుంటోందన్నారు. యువనాయకులు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా ముందడుగు వేస్తోందన్నారు. అలాగే పార్టీ నిరుపేదలకు చేపట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బాయినేని ప్రసాద్, పాలేగారు మల్లికార్జున, జగదీష్‌నాయుడు, వెంకటరాముడు, రంగస్వామి, రవి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తేదేపా నాయకులు

# బుక్కరాయసముద్రం లో టీడీపి ఆవిర్భావ దినోత్సవం

బుక్కరాయసముద్రం మార్చి 29 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శనివారం టీడీపి 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి,మండల కన్వీనర్ అశోకుమార్,నాయకులు పరవ్రతనేని శ్రీధర్‌బాబు, బుక్కరాయసముద్రం మాజీ సర్పంచులు ఎస్.నారాయణస్వామి,బి.లక్ష్మినారాయణ,కేశన్న ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ స్వర్గీయ నందమూరి తారకరామారావు మాజి ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించి టీడీపి జెండాఆవిష్కరించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లడుతూ ప్రజలే దేవుళ్ళ,సమాజమే దేవాలయం అని నమ్మిన హహానేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భాంవించి బడుగు,బలహీనవర్గాలకు,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు టిడిపి అండగా నిలిచి పలు సంక్షేమపథకాలు కిలో రెండురూపాయల బియ్య,రైతులకు పట్టాపాసుపుస్తకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.ఆయన అడుగుజాడల్లో నారాచంద్రబాబునాయుడు,నారా లోకేష్ ఆయన ఆశాయాలకు అనుగుంగా ప్రజాదరణతో టిడిపి పార్టీని ముందుకు తీసుకెళ్ళఉన్నారు.దేశంలోనే అతిపెద్దపార్టీగా ఉంటుందన్నారు.ఈ కార్యక్ర మంలో వారితోపాటు నాయకులు ఎస్‌కె వెంకటేష్,డీలర్ జింకాశివా,మాజి ఎంపిటీసీ చెరుకూరి నారాయణస్వామి, రంగమ్మ,ఖాధర్‌వలి,నీలారెడ్డిపల్లి నరేంద్రయాదవ్,గాంధీనగర్ వరికూటి కుళ్ళాయప్ప,డీలర్ మహేష్,పవన్, సన్న,బాబయ్య తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

# ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం

అమడగూరు, మార్చి 27 ప్రభాతవార్త
అమడుగురు మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశంపార్టీని స్థాపించారన్నారు. ఇందులో భాగంగా మండల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, డీలర్లు, వార్డ్ మెంబర్లు భారీ సంఖ్యలో పాల్గొని తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఏపియు ఎఫ్ఐడిసి రాష్ట్ర సభ్యులు కాలెనాయక్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలలకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి బడుగు, బలహీన వర్గాల కులాలకు ఎనలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్య ఉద్దేశంతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశను సస్యశ్యామలంగా వుంచేందుకు పాటుపడుతున్నారన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వారి కష్టసు ఖాల్లో పాలుపంచు కుంటూ వుంటున్న అలాంటి కుటుంబా నికి మనం జీవితాంతం వారి వెంటే వుండి వారి అడుగు జాడల్లో నడవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, కడపల కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి రాజారెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, దొడ్డమ్ మూర్తి, దొడ్డమ్ అశోక్, సురేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, రామచంద్ర, తిరుపాల్, రామచంద్ర, భజంత్రీ మూర్తి, డైమండ్ అంజి, డీలర్ల అంజి, ఈశ్వరప్ప, అబ్దుల్‌రఫి, రెడ్డప్ప, ప్రసాద్, కృష్ణారెడ్డి, వల్లి కిష్టప్ప, రాజారెడ్డి, గోపాల్, బాబునాయక్, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నారాయణస్వామి, డైరి శ్రీనివా సులు, రంగప్ప, రామాంజులు, ఆర్‌ఎంపి డాక్టర్ రవి, శ్రీనివాసులు, సిద్దు తదితర మండల పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



తేదేపా జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్ పూర్తిపై ప్రత్యేక దృష్టి

## - వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త
జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎస్‌డబ్ల్యుఎస్, హెల్త్, తదితర అంశాలపై డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిఎస్‌డబ్ల్యుఎస్ పరిధిలో సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడానికి వీలు లేదన్నారు.


గుంతకల్లు మండలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడంతో ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని ఆర్డీని ఆదేశించారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ సర్వే, పి4 క్యూఆర్ కోడ్ ప్రాసెస్, ఎంప్లాయిస్ మిస్సింగ్ ఇన్ హౌస్ హోల్డ్, జియో కోఆర్డినేట్స్ పెండింగ్, డెత్ మార్క్ సిటిజన్స్, పీపుల్ వర్కింగ్ ఫ్రమ్ హోం సర్వే, సిటిజన్స్ ఈకెవైసి, ఏపి సేవా సర్వీసెస్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ దరఖాస్తుల పెండింగ్, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులను స్టేజ్-1 లో సచివాలయాల్లో అప్రూవల్, రిజెక్ట్‌కు సంబంధించిన పెండింగ్ పూర్తి చేయాలన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిపిఓ నాగరాజునాయుడు, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆర్‌బిఎస్‌కె అధికారి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.




జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తెదేపా ధ్యేయం - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 29 ప్రభాతవార్త
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని నూతన కూరగాయలమార్కెట్ సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే జె.సి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేసి నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన అనతికాలంలోనే ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రి అయి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే జె.సి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జె.సి

# పెద్దవడుగూరులో ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవం

పెద్దవడుగూరు, మార్చి 29 ప్రభాతవార్త
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి జెండా ఎగురవేసి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఆవులంపల్లి కేశవ రెడ్డి, కాశేపల్లి నాగేశ్వ ర్‌రెడ్డి, గుత్తి అనంతపురం తిలక్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, టైలర్ భాష, పరదేశి నారాయణస్వామి, దస్తగిరి, రవి శేఖర్‌రెడ్డి, బాలిరెడ్డి, నాగరాజు, నెట్టికల్లు తదితరనాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తేదేపా నాయకులు

06ATP27_06ATP27.qxd 29-03-2025 PM 10:45 Page 1



# మునిసిపల్ నిధులను అనవసరంగా దుర్వినియోగం చేస్తున్నారు...!

## కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వెల్లడి...!

ధర్మవరం,మార్చి29 (ప్రభాతవార్త)


కౌన్సిల్ సమావేశంలో సమస్యలను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి

పట్టణ పారిశుద్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అనవసరంగా నిదులను దుర్వినియోగం చేయకండని కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం మున్సిపల్ సమావేశపు భవనంలో మున్సిపల్చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురుకౌన్సిలర్లు ఆయావార్డుల సమస్యలపై చైర్మన్ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఎన్నిట్రాక్టర్లు ఉన్నాయి, అందులో ఎన్ని రిపేరిలో ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయని కమిషనర్ ప్రమోద్కుమార్ను ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్ తాను బాధ్యతలు చేపట్టినప్పుడు 8 ట్రాక్టర్ ఉండగా అందులో 5 ట్రాక్టర్లు రిపేరిలో ఉన్నాయన్నారు. అందులో మూడు ట్రాక్టర్లను మరమత్తులు చేయించానన్నారు. మరో మూడు ట్రాక్టర్ల కొనుగోలుకోసం ప్రతిపాదనలు పెట్టామన్నారు. తానువచ్చినప్పుడు పారిశుద్యం సరిగాలేదని ప్రస్తుతం వాటిని గాడిన పెట్టానన్నారు.అజెం డాలో ఉన్న అంశం వేరు. మీరు చెప్పేది వేరుగా ఉందని ఏదైనా అజెండాలో అంశాలను పొందుపరిచేటప్పుడు కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని పలువురు కౌన్సిలర్లు కమిషనర్ను తెలియజేశారు. అదేవిదంగా పట్టణంలో వాటర్ప్లాంటులు అనుమతులు ఉన్నాయా, ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా,పిల్టర్లు. మార్చుతున్నారానక్యాన్కు రూ.10 నుండి రూ.12 వసూళ్ల చేస్తున్నారి వీటిపై పరిశీలించాలని 9వ వార్డుకౌన్సిలర్ సాయికుమార్ అదికారులకు దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్లను నిర్వహిస్తుంటే చర్యలు తీసుకుంటామన్నారు. లక్ష్మీచెన్నకేశవపురంలో హైమాక్స్ లైట్లు వేయాలని ప్రతి కౌన్సిల్ సమావేశంలో అడుగుతున్నా పట్టించుకోలేదని కౌన్సిలర్లు పురుషోత్తం రెడ్డి,మేడాపురం వెంకటేశ్ అధికారులను ప్రశ్నించగా పండుగ తరువాత హైమాక్స్ లైట్లను అమర్చుతామన్నారు. ఈ సమావేశంలో వైస్చేర్మన్లు షేక్ షంషాద్బేగం, జయరామిరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త


జెండా ఆవిష్కరణ చేస్తున్న మంజు తారక్ దృశ్యం

మండల పరిధి లోని కనకనపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ బీసీసెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా జెడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,మాజీ సర్పంచ్ పాండురంగప్ప, మాజీ సర్పంచ్ చంద్రప్ప, రామకృష్ణప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి టిడిపి నాయకులు కార్యకర్తలు టిడిపి జెండా ఆవిష్కరణను జరిపారు.

# వైభవంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త


ఎన్టిఆర్ విగ్రహంవద్ద నివాళులు అర్పిస్తూన్న దృశ్యం

అమరాపురంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి టిడిపి నాయకులు కార్యకర్తలు టిడిపి జెండా ఆవిష్కరణను జరిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, చంద్రశేఖర్ గుప్తా, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మారుతి ప్రసాద్ ,దాదా పీర్ ,పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీపీలు రామిరెడ్డి, కృష్ణమూర్తి, చన్న మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాజీ సర్పంచులు ప్రకాష్, పాండురంగప్ప, హనుమంతరాయ, సేకునప్ప, టిడిపి నాయకులు కెంకెర తమ్మరాయప్ప, నాగోనపల్లి మంజునాథ్,గురుసిద్ధప్ప, రామకృష్ణ,తమ్మడేపల్లి చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నరసింహమూర్తి,తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

రామగిరి, మార్చి 29 ప్రభాతవార్త


రామగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రమైన రామగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహజంచారు. ఈ సందర్భంగా టిడిపి జెండాను ఎగురవేసి జై టిడిపి, జై ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి అని పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాల కోసమే పని చేస్తోందని పార్టీ లక్ష్యాల గురించి మాట్లాడారు. టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలే నేటికి ప్రజలలో మన్ననలు పొందుతున్నాయన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎస్టీ సెల్ నాయకులు శ్రీరామ్నాయక్, నాయకులు శ్రీధర్నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పేపర్శీన, ఎస్.ఆంజినేయులు, నగేష్నాయుడు, ఎస్టీ సెల్ సుబ్బరాయుడు, అక్కులప్ప, ఎంపిటిసి శ్రీనివాసులు, పోతన్న, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, యువనేత వై.ప్రణయ్ రెడ్డి

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

విశ్వావసునామ ఉగాది పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి, యువ నేత వై.ప్రణయ్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నామన్నారు.

# అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం జండా..!


-ఉరవకొండలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

-పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి

-ఎన్టీఆర్ చిత్రపటం ఊరేగింపు, ప్రధాన కూడళిలో కేక్ కటింగ్

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త


ఉరవకొండలో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం పార్టీ జండా అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో శనివారం తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జండాను ఎగురవేసిన అనంతరం పార్టీ నాయకులు, కారకర్తలు పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఊరేగింపుగా కవితా హోటల్ కూడలికి చేరుకున్నారు. అక్కడ బాణాసంచా పేల్చి భారీ కేక్ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంగా తెలుగుదేశం పార్టీను ఎన్టీఆర్ 1982 మార్చి 29న స్థాపించారని కేవలం 9 నెలల్లోనే రాష్ట్రంలో అధికారంను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీలు వి.సుంకరత్నమ్మ, కె.జె.కుల్లాయప్ప, మాజీ వైస్ పి.రాజేష్, నాయకులు ప్యారం కేశవానంద, కె.సీతారాములు, లాయర్ శీనప్ప, దండా క్రిష్ణప్రసాద్, పెద్దముష్టూరు బోసు, నెరమెట్ల శ్రీధర్రెడ్డి, యం.రామాంజినేయులు, పి.నిరంజన్గౌడ్, వేల్పుల వాసుదేవుడు, యం.వరప్రసాద్, వడ్డే లాలుస్వామి, బి.గోపాల్, శంకర సుదర్శన్, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త


శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ అమావాస్య శనివారం సాయంత్రం లక్ష్మి నరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ౖగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల ఫైర్


విలేకరులతో మాట్లాడుతున్న యాదవ సంఘం టిడిపి నాయకులు ప్రకాష్రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

రామగిరి, మార్చి 29 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని సభ్యతా సంస్కారంతో మాట్లాడాలంటూ ఆయన తీరుపై మండలంలోని యాదవ సంఘం నాయకులు, టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల అనంతరం టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణ చౌదరి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి ఆదినారాయణ, యాదవ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసుల యాదవ్, మాజీ సర్పంచు ఆంజినేయులు యాదవ్, గోపాల్యాదవ్తోపాటు, మండల కన్వీనర్ సుధాకర్, మాజీ సర్పంచు ముత్యాలు మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ సుధాకర్ యాదవ్పై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్రెడ్డి విచక్షణ కోల్పోయి అసభ్యకర పదజాలంతో ఎస్ఐతోపాటు పలువురు పోలీసు అధికారులను ఇష్టానుసారం మాట్లాడారని ఆయన తీరు గర్హనీయమన్నారు. యాదవులంటే ఏమనుకున్నాడో జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోమరొక్కసారి సుధాకర్యాదవ్పై కానీ యాదవులపై మాట్లాడితే నీకుతగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సెలవుల్లో ఉన్న వారు తిరిగి విధుల్లోకి చేరరా, అది నీకు తెలియదా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ పనిచేస్తుంటారన్నారు. ఉన్నతాధికారులను ఈ వవిధంగా మాట్లాడుతారా అంటూ ప్రశ్నించారు. వెంటనే బేషరతుగా పోలీసు అధికారులకు ప్రకాష్రెడ్డి క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఆయన ఇంటిని ముట్టడించడానికి వెనుకాడమని హెచ్చరించారు. కిడ్నాప్ అయిన ఎంపిటిసి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ పని చేస్తే అది వేరే రకంగా మాట్లాడుతారా మీ ఎంపిటిసిలపై నమ్మకం ఉంటే స్వేచ్ఛగా వదిలేయాలే కానీ లేనిపోని రాద్ధాంతాలు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగించారని ప్రజలు నీకు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.

# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

గుడిబండ మార్చి 29 ప్రభాతవార్త


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం పలువురు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం నాడు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, అలాగే గత నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, అభ్యున్నతికి కారకులైన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపిటిసి వనజాశశిధర్, లాయర్ శివకుమార్, మాజీ ఎంపిటిసిలు రాజేంద్ర, పురుషోత్తం, లక్ష్మీ నరసప్ప, జనార్దన్, శ్రీకాంత్, వెంకటరమణ,మాస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చేతన్

ధర్మవరం, రూరల్ మార్చి,29 ప్రభాతవార్త


ఈవీఎం యంత్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్..

పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోడౌన్ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం తనిఖీ నిర్వహించారు. గోడౌన్ కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చేతన్ ఆదేశించారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో మహేష్, తాసిల్దార్ నటరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీమ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వినయ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి ఫక్రుద్దీన్, జనసేన పార్టీ ప్రతినిధి రామాంజనేయులు, పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు తెలుగు సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు

## ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి మార్చి 29( ప్రభాతవార్త):


ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది (విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగ శుభాకాంక్షలు .ఈ ఉగాది తెలుగు ప్రజలు దేశ విదేశాల్లో ఎక్కడున్నా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, రైతులకు పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

అగళి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం పేదలు అప్పులు చేసి గుండె ఆపరేషన్లు, ఇతర పెద్ద శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఆర్థిక సాయం అందజేస్తుంది. అందులో భాగంగా రామనపల్లి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్వి చలపతి భార్య కళావతి గుండె ఆపరేషన్ చేయించుకోగా అందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి దాదాపు 96వేలు చెక్కు విజయవాడ నుంచి రాగా సదరు చెక్కును శనివారం మడకశిర ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం వైద్య, విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైద్యం కోసం సీఎం ఆర్ఎఫ్ నుంచి కోట్ల రూపాయలను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారని, గత ఐదేళ్లలో మడకశిర నియోజకవర్గంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దాదాపు 46 కోట్లను పేదలకు అందించారని పేదలు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మార్కెట్యార్డు చైర్మన్ గురుమూర్తి, మడకశిర కన్వీనర్ లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి జయప్ప, ఎస్వి చలపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

అగళి, మార్చి 29 ప్రభాతవార్త


జెండా ఆవిష్కరణ చేస్తున్న టిడిపి నాయకులు

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భావం చేశారు. మార్చి 29న ప్రతియేటా నిర్వహిస్తారు. 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అగళి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పండుగలాగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని పేదరికం నుంచి ప్రజలను బయటికి తీసుకురావడమే తెలుగుదేశం ఉద్దేశ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి దివంగత, మాజీ ముఖ్యమంత్రి 2రూపాయలకు కిలోబియ్యం, మండలవ్యవస్థ, జనతా వస్త్రాలు, 50 రూపాయలకే హార్స్పవర్ విద్యుత్ లాంటివి ప్రవేశ పెట్టారని, ఒక ప్రాంతీయ పార్టీ ఈ విధంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాలనలో తీసుకుని పోవడం ఒక్కతెలుగుదేశంపార్టీలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, కార్యదర్శి జయరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిపి నరసింహప్ప, డీలర్ రాజన్న, తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, నాయకులు రమేష్, నారాయణప్ప, షౌకతలి, తిప్పేస్వామి, సునీల్ రంగారెడ్డి, రంగయ్య, కరియన్న, భూతరాజు, నందీష్, లింగరాజు, గురుమూర్తి, కృష్ణప్ప, రవికుమార్, మల్లేష్, రాజగోపాల్, అఖిమ్సాబ్, బుజ్జి, శివరాములు, దాసప్ప తదితరులు పాల్గొన్నారు.

# 32 మంది విద్యార్థులకు గైడ్స్, యూనిఫాం పంపిణీ

- బూదిలి పాఠశాల హెచ్ఎం వెంకటేష్ చేతుల మీదుగా పంపిణీ

గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త


విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న దృశ్యం

బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎం ఎస్ఆర్ఐ పథకంలో భాగంగా విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫాంను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పథకంలో భాగంగా ప్రభుత్వంచే మంజారు చేయబడిన యూనిఫామ్స్ను పాఠశాలలోని 32మంది విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ప్రసాద్, భాస్కర్రెడ్డిలతో పాటు స్కౌట్స్ ఉపాధ్యాయుడు పిడి వెంకటరమణనాయక్, గైడ్స్ టీచర్ ఫరీదాబేగం, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనాస్వామికి ఉగాది పురస్కారం

-ఉగాది కనుకగా కళారత్న హంస పతకానికి ఎంపిక

గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త


అవార్డుకు ఎంపికైన మైనాస్వామి (ఫైల్ఫోటో)

ప్రముఖ చారిత్రక, పురావస్తు పరిశోధకుడు, రచయిత మైనాస్వామిని రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారంతో సత్కరించనున్నది. ఉగాది సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం “కళారత్న” హంస పతకం, ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందించనుంది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగే ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మైనాస్వామి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. శాసన పరిశోధన, లేపాక్షి వీరభద్రాలయం సముదాయానికి సంబంధించి విశేషంగా పుస్తకాల ముద్రణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని సాంఘిక సేవా విభాగంలో పురస్కారాన్ని అందిస్తున్నట్టు సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్.మల్లికార్జున మైనాస్వామికి తెలిపారు. విజయనగర సామ్రాజ్యంపై విస్తృతంగా పరిశోధన చేస్తున్న మైనాస్వామి గుర్తింపునకు నోచుకోని, అపరిస్కృతంగా వున్న నూటికి పైగా శాసనాలను ఆయన బాహ్య ప్రపంచానికి తెలియచేశారు తెలుగు, కన్నడ, సంస్కృత భాషల్లో శాసనాలను ఆయన పరిష్కరించారు. మైనాస్వామికి పురస్కారం లభించడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు రచయితలు. పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలియచేశారు.

# సెలవు రోజుల్లో కూడా పనిచేయనున్న విద్యుత్ బిల్లు వసూళ్ల కేంద్రాలు

-విద్యుత్ ఏడిఇ నాగేంద్ర

గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త


ఏడిఇ నాగేంద్ర

ప్రజల సౌకర్యార్థం విద్యుత్ బిల్లు వసూళ్ల కేంద్రాలు సెలవు రోజుల్లో కూడా పనిచేస్తాయని విద్యుత్ శాఖ ఏడిఇ నాగేంద్ర శనివారం తెలిపారు. పండుగలు (ఉగాది,రంజాన్) సందర్భంగా ఆది, సోమవారాలు సెలవు రోజుల్లో కూడా బిల్లుల వసూళ్ల కేంద్రాలు తెరిచి వుంటాయని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆస్తి పన్ను పెంపు జిఓ 198ను రద్దు చేయాలి

-పౌర సమాఖ్య, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్కు వినతి

గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త


మున్సిపల్చైర్పర్సన్కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఆస్తి పన్ను పెంపుదలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 198ను రద్దు చేయాలని కోరుతూ పౌర సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ చైర్పర్సన్ ఎన్.భవానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పౌర సమాఖ్య కన్వీనర్ బి. శ్రీనివాసులు, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల బకాయిలపై 100 శాతం వడ్డీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం రెండు నెలలు గడువు ఇవ్వాలని కోరారు. టిడిపి ప్రభుత్వం గతంలో ఆస్తి పన్నును వ్యతిరేకించి, అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం సరైనది కాదన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అదనపు అప్పు కోసమే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆస్తి పన్ను జిఓను రద్దు చేయాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎస్, ఎస్టి హక్కుల పోరాట సంఘం నాయకులు మస్తాన్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, కెవిపిఎస్ నాయకులు రామునాయక్, ఆవాజ్, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త


గుత్తి ఇన్చార్జ్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం టిడిపి 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో, పట్టణంలోని వార్డుల్లో జెండా ఆవిష్కరణ చేసి వేడుకలు నిర్వహించారు. మస్రో సత్రం వద్ద వున్న ఎన్టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే తనయుడు గుత్తి టిడిపి ఇన్చార్జ గుమ్మనూరు ఈశ్వర్ పతకావిష్కరణ గావించి, ఎన్టిఆర్కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీనియర్ టిడిపి నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు చౌదరి, బద్రివలి, నాయకులు ప్రతాప్, లాయర్సోము, శ్రీకాంత్చౌదరి, టోర్నమెంట్ చైర్మన్ జిలాన్, రమేష్ రామకృష్ణ, వేణు, సూరి తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 29-03-2025 PM 10:49 Page 1



## హేమావతిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త**


ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు దృశ్యం

మండల పరిధిలోని హేమావతి గ్రామంలోని బస్టాండ్ ఆవరణం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప టిడిపి కన్వీనర్ తిప్పజ్జ, ఎంపిటీసీ ఓంకార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, శ్రీనివాస్,కెంకెర తిప్పేస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప, చంద్రప్ప, మహాలింగప్ప, ప్రభాకర్ ,తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా నాయకులు స్వీట్లు పంచిపెట్టారు .

## శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**హిందూపురం టౌన్ మార్చి 29 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ కోరారు నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ సర్వే శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్న తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు వేసుకోవాల్సిందిగా కోరారు ప్రతి ఒక్కరూ వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యాలను పెంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ ఆనంద్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శివప్రసాద్, విల్సన్, చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందయ్యదొడ్డిలో 24 మందిపై కేసు నమోదు

**బ్రహ్మసముద్రం మార్చి 29 ప్రభాతవార్త**

మండలంలోని గోవిందయ దొడ్డి గ్రామంలో నందు శుక్రవారం దినం రాత్రి తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా దిమాను ఏర్పాటు చేయు విషయంలో గొడవలు పడినందున బ్రహ్మసముద్రం శ్రీ నరేంద్ర కుమార్ గోవిందయ్య దొడ్డి గ్రామంలో ఉండు 24 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు

## నేడే తెలుగు సంవత్సరాది విశ్వావసునామ 'ఉగాది'

**-'ఉగాది' కొనుగోళ్లతో కిటకిటలాడిన ఉరవకొండ**

**-పెరిగిన నిత్యావసరాలు, కూరగాయలు, పండ్ల ధరలు**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**

**"చైత్రమాసి జగద్బ్రహ్మ ససర్జ పథమే అహని, వత్సరాదౌ సంవతాదౌ రసరాద్యే తథైవచ"**


క్లాక్‌టవర్ కూడళిలో పండుగ కొనగోళ్ల సందడి నెలకొన్న దృశ్యం

ఈ శ్లోకం తాత్పర్యం ఏమిటంటే.. బ్రహ్మకల్పం ప్రారంభమైన మోదటి సంవత్సరం ప్రభవ. మోదటి రుతువు వసంతం, మోదటి నెల చైత్రం. మోదటి తిది పాడ్యమి. మోదటి వారం శనివారం . ఆవేళ ఈ సృష్టి ప్రారంభమైందని అర్థ ం. ప్రభవించిందని అర్థం. అందుకే తెలుగు సంవత్సరాలలో మోదటిది ప్రభవ, చివరిది అక్షయ. చైత్రమాసంలో శుక్లపక్షంలో సూర్యోదయవేళలో పాడ్యమి తిది ఉన్నరోజును ఉగాదిగా నిర్ణయిస్తారు. నేడే తెలుగు సంవత్సరాది విశ్వావసునామ సంవత్సర 'ఉగాది' పండుగ. జీవితంలో ప్రతి మనిషికి అన్ని సుఖాలతోపాటు బాధలు, ఆనందం, కన్నీళ్ళు ఉంటాయని తెలియజేయడానికే ఈ పండుగకు తీపి, వగరు, చేదు, కారం, ఉప్పు, పులుపు ఇలా షడ్రసోపితమైన ఉగాది పచ్చడిని చేసుకొని తినడం అనవాయితి. ఇది తెలుగువారి పండుగ కావడంతో పండుగకు పూజా సామాగ్రిని, ఇతర నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రజలు తరలిరావడంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని స్థానిక బస్టాండ్, క్లాక్ టవర్, తెలుగుతల్లి విగ్రహం ప్రాంతాలు సోమవారం కిటకిటలాడాయి. మామిడాకులు, పూలు, పండ్లు, ఇతరత్రా కూరగాయలు, పూజా సామాగ్రి కొనుగోళ్లతో ఆప్రాంతంలో విపరీతమైన ఎండల దృష్ట్యా ఉదయం, సాయంత్రం సమయంలో రద్దీ ఏర్పడింది. విశ్వావసునామ సంవత్సరంలో తొలి పండుగ కావడంతో ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవడానికి ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా కూరగాయలు నుండి ఇటు నిత్యావసరాల దాక, పూజా సామాగ్రి నుండి పిండివంటల అవసరాల దాక అన్నింటి ధరలు ప్రజలను కొంత ఇబ్బందుల పాలు చేశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బస్టాండు, క్లాక్‌టవర్, మార్కెట్ ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వైసిపి ఎంపిటిసిల ఇళ్ల ముందు బందోబస్తు

**రామగిరి, మార్చి 29 ప్రభాతవార్త**


గరిమేకల పల్లి ఎంపిటిసి ఇళ్ల ముందు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

మండలంలో ఎంపిపి ఉప ఎన్నిక సందర్భంగా జరిగిన సంఘటనలను గుర్తించుకుని వైసిపి ఎంపిటిసిల ఇళ్ల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. గురువారం జరిగిన ఎంపిపి ఉప ఎన్నికకు గైర్హాజరైన ఎంపిటిసిల ఇళ్ల వద్ద పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. గంతిమర్రి ఎంపిటిసి బాలకొండయ్య, కుంటిమద్ది ఎంపిటిసి సాయిలీల, ఎంసిపల్లి ఎంపిటిసి ఆదిలక్ష్మి, కొండాపురం ఎంపిటిసి కొండమ్మ, పోలేపల్లి ఎంపిటిసి సుజాత ఇళ్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరందరు శనివారం వారి ఇళ్లకు చేరుకున్నారు. వారి రాక ముందే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్ గ్రామాలలో తిరుగుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## లక్ష్మినరసింహుని ఆలయానికి ఎల్ఈడీ విద్యుత్ దీపాల వెలుగులు..!

**-ఉరవకొండ కెనరా బ్యాంకు సహకారంతో ఏర్పాటు**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**


పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ప్రధాన ఆలయం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ విద్యుత్ దీపాలు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయం ఎల్ఈడీ విద్యుత్ దీప కాంతులతో నూతన శోభను సంతరించుకుంది. కెనరా బ్యాంకు ఉరవకొండ బ్రాంచి ఇటీవల ఆలయా నికి 2 లక్షల రూపాయలు విలువచేసే రెండో టెంటో ఫైటర్ 150 లీటర్ల నీటి సామర్థ్యంగల కూలర్లతోపాటు ఎల్ఈడీ ఫ్లడ్‌లైట్లు, వైరింగ్ సామాగ్రిని అందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఎల్ఈడీ దీపాలను ప్రధాన ఆలయంతోపాటు చుట్టూవున్న నాలుగు గోపురాలకు ఏర్పాటు చేయించడంతో ఆలయం రాత్రిళ్లు కాంతులు విరజిమ్ముతోంది. సుధూర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రిళ్లు ఆలయంలో నిద్ర చేయడానికి వచ్చే భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఈడీ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంవల్ల ఆలయ ప్రాంగణంలో నిర్భయంగా నిద్రించగలిగే వెసులుబాటు ఏర్పడిందని అంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధిచేసి భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులను కల్పించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు.

## ఏవీఆర్ పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ పర్వదినాల వేడుకలు

**-హిందూ ముస్లీం భాయి భాయి అన్న చందంగా కొనసాగిన పూజలు, ప్రార్థనలు**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**


ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన ముందస్తు ఉగాది పండుగ వేడుకల్లో లక్ష్మి అమ్మవారి చిత్రపటంవద్ద పూజలు చేస్తున్న దృశ్యం


ముందస్తు రంజాన్ వేడుకల్లో ముస్లీం సాంప్రదాయ పద్ధతిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ పర్వదినాల వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పర్వదినం వేడుకల్లో లక్ష్మి అమ్మవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడిని అందరికీ పంచి పెట్టారు. ముస్లీం సాంప్రదాయ పద్ధతిలో జరిగిన రంజాన్ పర్వదినం వేడుకల్లో ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు, ఉపాధ్యాయులు, కొందరు విద్యార్థులు ముస్లీం సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉగాది, రంజాన్ పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

## ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి

**-సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల జగదీష్**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**


చాబాల గ్రామంలో జరిగిన సివిల్ రైట్స్‌డేలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లెల జగదీష్

ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో శనివారం మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరుగగా సర్పంచ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్రం తదితర హక్కులను కల్పించిందని వాటిని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేక్రమంలో హక్కులతో పాటు విధులను కూడా తెలుసుకొని చట్టబద్ధంగా జీవించాలన్నారు. తహశీల్దార్ నయాజ్ అహ్మద్ మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ సమానమేనని లింగ, కులవివక్ష లేకుండా చట్టాలపట్ల విధేయత కలిగివుండి సోదరభావంతో ప్రశాంతంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్వర్థనారాయణ, వీఆర్వో సురేంద్ర, వైద్యులు డాక్టర్ మారుతి, హెచ్‌డబ్ల్యూవోలు ధనుంజయ, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ, పావని, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు బండారు సురేష్‌బాబు, ఎఫ్‌పీ షాపు డీలర్ సాకే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి నవోదయ సీట్లు సాధించిన కె.యశశ్విని, పి.రాహిత్‌కుమార్, ఎస్.నిఖిల్‌కుమార్

**-ఉరవకొండలో ప్రభంజనం సృష్టించిన ప్రతిభ స్టడీ సర్కిల్**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**


యశశ్విని, పల్లా రాహిత్‌కుమార్, సాధు నిఖిల్‌కుమార్

ఉరవకొండ పట్టణంలోని ప్రతిభ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన కుంకుమ యశశ్విని 9వ తరగతిలో, పల్లా రాహిత్‌కుమార్, సాదు నిఖిల్‌కుమార్ 6వ తరగతిలో లేపాక్షి నవోదయ పాఠశాలలో సీట్లు సాధించారని స్టడీ సర్కిల్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరమణ శనివారం తెలిపారు. కుంకుమ యశశ్విని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, పల్లా రాహిత్‌కుమార్, సాదు నిఖిల్‌కుమార్ ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకొంటూ స్టడీ సర్కిల్‌లో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాసి సీట్లు సాధించారన్నారు. కాగా విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడంపై వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శిక్షణ ఇచ్చిన ఎస్.వెంకటరమణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వచ్చే ఏడాది నుంచే అన్నదాత సుఖీభవ...

**పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ**


వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:**

అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించటానికి చర్యలు తీసుకొంటున్నట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో శనివారం రైతులకు సబ్సీడిపై వ్యవసాయ పనిముట్లు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించట్టానికి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. సాగు ఖర్చులు తగ్గించి పంట అధికోత్పత్తి ద్వారా నే అది సాధ్యమవుతోందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ విధానం, యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం పద్ధతులు అనుసరించడం ద్వారానే లాభాల బాట పట్టించవచ్చన్నారు. అదుకోసమే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్రతాంబులం వేస్తోందన్నారు. రైతు ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్‌లో ధర పథనమైనప్పుడు ప్రభుత్వమే కనీ మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాల ద్వారా ఉత్పత్తులు కొనటం జరుగుతోందన్నారు. దాంతో బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరిగి కొనుగోలుదారులు ముందుకు వస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేదోడువాదోడుగా నిలిస్తోందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా తొలి విడతగా 126మంది రైతులకు రూ.18.56లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు అందచేయడం జరుగుతోందన్నారు. రాబోయే ఏడాది మరింత మందికి వీటిని విస్తరిస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడ్డ రైతులకు అమలు చేసిన పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. తిరిగి వాటిని పున్నప్రారంభించి రైతులకు అండగా నిలవటానికి చంద్రబాబు కృషి చేస్తూన్నారన్నారు. అలాగే రైతు రథం కింద సబ్సీడి ట్రాక్టర్స్ అందచేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించానన్నారు. వచ్చే ఏడాదినుండి రైతు రథాలు కూడా అమలు చేస్తారన్నారు. రైతుల బాగుకోసం పరితపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని కోరారు. ఆయన నాయకత్వన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతు, వ్యవసాయశాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఒకేషనల్ పరీక్షలకు ఐదురుగు విద్యార్థులు గైర్హాజరు

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో శనివారం జరిగిన 10వ తరగతి ఒకేషనల్ క్రాఫ్ట్ అండ్ స్టిచ్చింగ్, కంప్యూటర్ కోర్సు ఇంగ్లీష్ మీడియం పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. రెండు పరీక్షలకు 127 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరుకాగా 122 మంది హాజరయ్యారని ఆయన వివరించారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కనేకల్లు, మార్చి 29 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవం ను కణేకల్లు మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బడుగుబలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఆగిన సంక్షేమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసి కేక్ కట్ చేసి పార్టీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరాజులు, ఫక్రుద్దీన్ సాబ్, వేలూలు మరియప్ప, లాలెప్ప, సుదర్శన్ మిల్ చంద్ర, అనిల్, గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## పంప్‌హౌస్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

**రాయదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త:**


పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న అధికారులు.

వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పట్టణానికి నీటి సరఫరా అందించే మండలంలోని టి.వీరాపురం పంప్ హౌస్‌ను శనివారం మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, ఇంజినీర్ నరసింహులుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాతిబావివంక వద్ద గల పైపులైన్ లీకేజీని తనిఖీచేసి పైపులైన్ మరమ్మత్తు పనులను వెంటనే చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వీరాపురం పంప్‌హౌస్ నందు స్టేన్డ్ మోటార్ యొక్క ఇప్లిర్సే చెడిపోవడం వల్ల వాటి మరమ్మత్తుల కొరకు బళ్ళారికి పంపించడం జరిగిందన్నారు. పట్టణంలో నీటి సరఫరా సరిగాలేని ప్రాంతాలను మరియు ఎత్తైన ప్రాంతములకు మున్సిపల్ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేయబడుతుందని తెలియజేశారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ నీటిని వృథా చేసుకోకుండా పొదుపుగా వాడుకోవాల్సిందిగా కోరారు.

## బెస్త శివశంకర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ


రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త**

స్థానిక 28వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ బెస్త శివశంకర్ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదుగా 250 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి నాయకులు ఛాయాపురం చంద్ర, చిప్పగిరి ప్రతాప్, శ్రీనాథ్, మాజీ కౌన్సిలర్లు అంజి, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెక్కులను అందించిన ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్సీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్సీ

**గుడిబండ మార్చి 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పుజారి పల్లి,కొంకల్లు గ్రామాలలో వన్యప్రాణుల బారినుండి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించింది. ఈ క్రమంలో వన్యప్రాణులు దాడి చేసి గొర్రెలు, పుచ్చకాయ పంటను ధ్వంసంచేయడంతో తీవ్రంగానష్టపోయిన బూతరాజు, లక్ష్మమ్మ, మాలింగప్ప అనేరైతులకు మడకశిర ఎంఎల్ఏ ఎంఎస్‌రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రభుత్వం మంజూరుచేసిన చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వన్యప్రాణుల నుండి పెంపుడు జంతువులు,పంటలు నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు కుళ్ళాయప్ప, షౌకత్ ఆలి, భీమప్ప పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి ఆలయానికి రూ 50 వేలు విరాళం


విరాళం అందచేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణంలోని బెంచి కొట్టాల 33వ వార్డులో వెలిసిన శ్రీకోదండరామస్వామి ఆలయానికి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి శనివారం 50 వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. ప్రాచీన దేవాలయం అయినందున పునర్నిర్మాణం చేస్తున్నందున ఆలయ కమిటీ సభ్యుల విన్నపం మేరకు ఈ విరాళాన్ని అందచేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**ఏప్రిల్ 13న పరీక్ష - ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

**కంబదూరు, మార్చి 29, ప్రభాతవార్త**

కంబదూరు మండలం తిమ్మాపురం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు ఏప్రిల్ 6 వ తేదీ న జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 13వ తేదీ కి మార్చబడిందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారం ప్రకటనలో మీడియాకు తెలిపారు. కావున గురుకుల ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. హాల్ టికెట్ లో కనపరిచిన తేదీకి విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## అట్టహాసంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**వాడవాడలా పసుపు జెండా రెపరెపలు**

**తాడిమర్రి మార్చి 29 (ప్రభాతవార్త )**



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తాడిమర్రి టిడిపి నాయకులు

మండల వ్యాప్తంగా శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. వాడవాడలా పసుపు జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పసుపు జెండాను ఎగరవేసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసి ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మాభిమానం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని పార్టీ స్థాపించిన ఏడాదిలోపే అధికారాన్ని చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించి వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని అన్నారు. అలాంటి గొప్ప మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అన్ని రంగాల్లో దూసుకు పోతోందని దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వర్థ నారాయణ పకీరారెడ్డి తెలుగు యువత అధ్యక్షులు భాస్కర్ గౌడ్ మల్లప్ప గారి రామ్మోహన్ రెడ్డి మద్దెల చెరువు నాగేంద్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పక్కీరి గాళ్ళ గణేష్ చిల్ల కొండయ్య పల్లి రమణ ముసుగు గోపాల్ ముసుగు విశ్వనాథ్ ఆత్మకూరు మాజీ సర్పంచ్ వీరయ్య ధనయ్య శివపల్లి రవీంద్రారెడ్డి వాల్మీకి సంఘం నాయకులు నాగేంద్ర సాకే రవి చలపతి తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతసామరస్యం పెంపొందేలా పండుగలు జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి, మార్చి 29, ప్రభాతవార్త**


జిల్లా ఎస్పీ వి. రత్న

ప్రజల్లో మతి సమరసింపం పొందేలా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. అలాగే రంజాన్ పండుగను ముస్లిం సోదర, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ ఆకాంక్షించారు.

